

వీరాజీ

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

చింతలూ చీకాకులతో
జీర్ణశక్తి
దెబ్బతింటుంది



మన దేహంలో, ఉదరకోశంనుంచి మెదడుకుపోయే నరాలు కొన్ని ఉంటాయి. చింతలతో, ఉద్రేకంతో బుర్ర వేడెక్కినప్పుడల్లా ఈ నరాలు, జీర్ణకోశం పనిచేయకుండా బిగబట్టి, రక్తనాళాలలో ఎడ్రినాలిన్ వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ పనిచేస్తూవుండే వాళ్ళకి ఇది ఉపకరించినా, కాయకష్టం తక్కువైనవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి ధ్వంసం అవుతుంది. వ్యాపారస్థులలో నూటికి అరవై మంది అజీర్తితోబాధపడడానికి ఇదే కారణం. ఏమైనా తినగానే నొప్పి వస్తుంది.






హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా గుణం ఇస్తుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాల తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం చక్కగా కరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. పిల్లల అజీర్తికికూడా హ్యూలెట్స్ మిక్స్చర్ దివ్యంగా పనిచేస్తుంది.
అజీర్ణ విరేచనాలకు నల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి.

"హ్యూలెట్స్ మిక్స్చర్
పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచీ నేను శుభ్రంగా భోజనం చేయగలుగుతున్నాను"



సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/ఎ. నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు - 3.

# గాలివాన

9-వ పేజీ తరువాయి

వెరోయిల్లు యిక్కడికి దగ్గరగా చూసివెళ్ళి చెప్పేస్తా. "సార్! మనిద్దరం పెళ్ళాలమీద మమకారం వున్నవాళ్ళం......వాళ్ళకి మనమీద భక్తి విశ్వాసాలు లేకపోతేనేం......యిల్లు దగ్గరగా వుందిగా".....అని..... కాని ఆ వ్యధా. ఆ సమస్య అక్కడితో తీరనేలేదు.

"ఛీ! ఆ శేఖరంగాడి వూసు నా దగ్గరెందుకెత్తాలి.. అంత......అంత......" కుర్చీలోనించి అమాంతం లేచాడు. గడియారం నెత్తిన మొత్తినట్లు "టం" గున నాలుగున్నర కొట్టింది. చతికిలబడ్డాడు.

ఎలావుంటాడో.....ఎంత మన్మధుడో లేదా ఎంత కీచకుడో......ఎంత యిదో ఎంత అదో అనుకుంటూ తను ఎన్నడూ ఎరుగని శేఖరాన్ని తల్చుకుంటూ...... రోడ్డుమీదా, బస్సులోనూ అది దిగేకా యింటి గుమ్మందాకా కూడా పరిగెడుతూన్నట్లే వుద్వేగంగా వున్నాడు ధరణీపతి.

## 2

తలుపు దబదబ బాదేశాడు. నీరజ రాలేదు. ఇరుగు పొరుగూ అరఫర్లాంగుదాకా యిల్లులేవు గనక ఏ తలుపు ఎవరూ తెరవలేదు.

"కన్నంలోంచి చూద్దామా" అనిపించింది. చూసేడు.

ఏదో మడిచిపెట్టి జాకట్లో దోపుకుని మరీ వస్తూంది నీరజ. అవతల దొడ్లోనించి వస్తూంది. తలుపు బాదేశాడు.

"ఏమిటి చెప్మా అది?"

"ఏమిటండీ? ఏం జరిగింది?"—గాభరా పడుతూ తీసింది తలుపు. ధరణీపతి పెదవి కరుచుకున్నాడు. నుదుట చెమట పోసింది.

"ఏం జరగడం ఏమిటీ? యింతసేపు పట్టిందేం తలుపు తియ్యడానికి?"

"ఎంతసేపూ?......అసలు యిలా మొత్తేస్తే మీరు అనుకోలేదు. రోజూ యించక్కా "నీరూ!" అనేవారుగా......" నవ్వాలనే ప్రయత్నం చేసినా భర్త ఆంతర్యం ఏమిటో తెలియక తికమక పడుతూనే వుంది నీరజ.

"ఉత్తరం ఏమిటి?"—దొంగని చేతిలో వస్తువుతో సహా పట్టుకుని యిదేమిటని గదించినట్టుంది అతగాడి ధోరణి.

"భేష్! బాగుందండీ? వరస.....యివాళ ఏమిటి సంగతులు.....గుమ్మంలోనించే కారాలు మిరియాలు నూరుతున్నారు?" అని నవ్వుతూనే తన పెట్టె తలుపు తెరచి, అందులో జాకట్టులో దోపుకున్న ఉత్తరాన్ని తీసి, పడేసి మూత జాగ్రత్తగావేసి, భర్తకేసి తిరిగింది నీరజ.

"లేదు కారాలు మిరియాలు నూరడంమాని కబుర్లూ, కారుణ్యాలూ చెబుతాను....దేవిగారికిఐనా గాకపోయినా నా కబుర్లెందుకూ? వున్నాయిగా...... వుత్తరాల్లో చదువుకుంటే సరి......"

భర్తకి కాఫీ తెద్దామని వెడుతున్నదల్లా నీరజ టక్కున ఆగిపోయింది. ఆ పిల్ల అభిమానం బహు సున్నితమైనదేమో. యిట్టే దెబ్బ తిన్నది.

"నీ మాటలు నాకేం అర్థం అవడంలేదు...... అసలు లోపల వున్నదేమిటో చెప్పేస్తే మంచింది.

"ఔను! ఎలా అర్థం ఔతాయి....?యింతకీ అరగంటనుంచి తలుపు మొత్తుతూవున్నా కనిపించ నంత శ్రద్ధగా ఉత్తరంలో నిమగ్నమైపోయావే.... అందులోని అర్థం సరిగ్గా తల కెక్కిందా?"

"సామెత చెప్పినట్లేవుంది మీ వరస......ఉత్తరం చదువుతూవుంటే "లచ్చి" వెళపోతున్నా తలుపు వేసుకోమంది"......వెళ్ళి వేస్తున్నా నింతలోనే మీరు తలుపు బాదేశా రాయను......" నీరజ పూర్తి సంజాయిషీ యిచ్చేస్తానన్నట్లు వంట ఇంట్లో కెళ్ళింది.

కుర్చీలో కూలబడ్డాడు ధరణీపతి. తనేమి టడిగేడు? నీరజ ఏమన్నది? అసలు ఉత్తరం ఎక్క ణ్ణుంచి? అంటే—అందులోని సంగతులేమిటే? అంటే లచ్చి వెళ్ళింది తలుపువేసే నంటుందేం?

సెక్రటరీ సంసారంలాగే తన కొంప వ్యవహారాలు కూడా ఏ చలపతి నోటంటో రచ్చ కెక్కకుండా జాగ్రత్త పడాల్సిందే ననుకున్నాడు.

నీరజ పెట్టెకేసి చూశాడు. వెంటనే ఉత్తరం ఏవిటోతీసి చదవేస్తేనేం? అనుకున్నాడు. ఔను ఏం?

నీరజ తన పెట్టె చక్కబెడుతుంది. ఇంటికి రాగానే తన జేబు తడుముతుంది తనెప్పుడూ నీరజ పెట్టె చూడలేదే......అసలు దానికి తాళం వేస్తుంది కదా!

"ఏం......మీ సెక్రటరీగారిమీద కినుకఅంతా నామీద చూలక వోద్దామని చూస్తున్నారా? శ్రీవారు నేడు?" అన్నది కాఫీ తీసుకొనివచ్చి భర్త కోపానికి అంతకంటే మంచికారణం వూహించలేని నీరజ.

"ఏం? ఆయనమీద నెందుకుకోపం? పాపం వెర్రిబాగులవాడు నాలాగే భార్యను విశ్వసించి, ప్రేమి స్తున్నాడనేగా?"......కప్పు లాక్కుని తాగబోయి అంతలో జ్ఞాపకం వచ్చినట్లు "టక్కున" అక్కడ పెట్టేశాడు.

"ఉహూం!.....యింతకీ మీ యిద్దరికీ యిప్పుడేం తక్కువ వచ్చిందో......"

"ఇంకా ఏం రావాలి?......అసలు ఆ ఉత్తరం ఎవరు రాశారూ అంట?......"

భర్తది విజం కోసమే అని గ్రహించిన నీరజ, భర్తది నిజం అనుమానమేనన్న సంగతిని కూడా తప్పనిసరిగా గ్రహించింది.

"ఛీ! ఎందుకండీ.....యివాళ యింత చైతన్యం? అది మా ఫ్రెండు రాసిన ఉత్తరం.....మీకు ఎప్పు డేనా అడిగే అలవాటూ నాకు చెప్పే అలవాటూ వున్నాయా?" అన్న అహంకారం అణచుకొనే ప్రయత్నంవుందికాని ఆమెలో పూర్తిగా ఈ అవ మానంపట్ల సహనం నశించింది. కన్నులు చెమ్మ గిల్లేయి.

"ఫ్రెండు? ఉహూ.....ఫ్రెండు......అంత రహ స్యమా? చదివి జాకట్లో దోపుకొని......అంతలో పెట్టెలో పెట్టుకుని......తాళం వేయాల్సినంత అప్పులు రాసిందేం?

"మరే....కాదు......ప్రేమలేఖలు రాస్తున్నాను కదూ?"—మంచివాడనుకున్న భర్తలో యింత అనుమానం వుందనుకోలేదు. నీరజ. ఇంత క్రౌర్యం వుందని భావించలేదు నీరజ. అందుకనే వ్యంగ్యంగా లక్కసుగా అక్కణ్ణించి వెళిపోబోయింది.

"కాపోతే ఎందుకంత ఉలుకు?"

కోపం—కోపం తప్ప మరేంలేదు అతని కంఠంలో. అతని కన్నులలో. "అస్సలా వుత్తరం నువ్వెందుకు బయట పెట్టవ్ ? చెప్పుముందు ...... ఔను...... ఖాతరులేదు నీకు చదువుల సరస్వతివి కదూ!..... ఎందుకుంటుంది?"

ఐనా నీరజ మాత్రం "ఖాళీఐతే కప్పు తీసుకు వెళ్తాను. ఆనక వింటాను మీ నాటకం!" అది ఈ రభసఅంతా తనకేం పట్టనట్లు.

అంతెత్తునలేచి నుంచున్నాడు ధరణీపతి "వెధవ బ్రతుకు......అంతహీనం అనుకున్నావ్? నన్ను? వీల్లేదు!......నామీద ప్రేమ, గౌరవం "గురి" లేని పెళ్ళాం నా కక్కర్లేదు!! నేను! నేను!......నీ ఫ్రెండు ఉత్తరం చూడాలి....."మరోవేపు మొహం తిప్పు కున్నాడు భార్యకేసి చూడలేక.

"నేను మీ ఆట వస్తువుని......వంటవుట్టిని అనుకోవద్దు......మీకు సహధర్మచారిణ్ణి......నాకు నాకూ......"

"ఏమిటి నీకు? మీ భావ టెన్నిస్ ఆట కావాలి! మీ బావ చదరంగం ఆట కావాలి!!ఆ కస్సన్న ఎవడో వాడు పాడిన సైగల్ పాట కావాలి? ఫ్రెండ్స్ ప్రేమ జేబులూ, పెట్టె తాళం కావాలి.....ఔనా!!"

మాటాడలేదు నీరజ......మాటకి మాట తెగులు. నీటికి నాచు తెగులు. అని వూరుకుంది.

"ఊఁ......చెప్పు శేఖరం బావ! శేఖరం బావ్వ? ఆ ఉత్తరం వాడేనా?"

"రామ రామ......ఎవరనుకున్నారు మా శేఖరం బావ అంటే?" నీరజకి ఆవేశం హెచ్చిపోయింది.

"వల్లకాట్లో రామనాథయ్య అనుకున్నాను...... ఆ ఉత్తరం యియ్ ముందు......కాల్చేస్తాను......" కసిగా పెట్టెకేసి వేలు చూపించేడు.

"ఛీ! యింత నీచులనుకోలేదు....అది ఏమేనా సరే.....ఛస్తే యివ్వను......నేనే కాల్చేస్తా...... మీ కెందు కివ్వాలి......?"

"అయితే ఒక్క క్షణం వుండ నలా ఐతే ఈ కొంపలో......ఏమనుకుంటున్నావో......" చెప్పులు తొడుక్కున్నాడు. తను కావాలో ఉత్తరం కావాలో తేల్చుకో మన్నట్లు నించున్నాడు.

"సరే..... బెదిరిస్తారా ఏం? నాకు అసలు యిక ప్రాణాలమీదేం తీపిలేదు.....నూతిలోపడి చస్తాను లేదా.......వురోసుకుంటా నంతే" నంది. నీరజ నిజంగా అంతపని చేద్దామనుకుంది.

"ఆఖరిసారి......ఆఖరిసారి అడుగుతున్నా......"

నీరజ ఏడవడంతప్ప సమాధానంలేదు. ఇంకేం చెయ్యాలి?......ధరణీపతి అమాంతం ఆ పిల్లను చంపేసి......తను తిన్నగా పోలీసుల దగ్గరికి వెళిపోదాం అనుకున్నాడు.

"అంతలో తలుపు తట్టిన చప్పుడయింది. తనే వెళ్ళి తీయబోతూ "మరో ఉత్తరం......" పరేమ లేఖయ్యుంటుంది" అని వ్యంగ్యంగా సాగదీసి విసు రుగా తలుపు తీశాడు.

ఎదురుగా ప్యూను గురువులు ఉత్తరమే యిచ్చాడు. కాని అది ధరణీపతికే!......

ప్రేమ లేఖ కూడా కాదు.

"నేను క్యాంపుకి రేపు ఉదయం వెళ్ళలేను. నువ్వు వెళ్ళాలి......" యజమాని సంతకం.

"ఎలా వెళ్తాడ్రా ఆయన? కొంపలో కొంపలో.." గురువులు దగ్గర యిక నోరుజారడం యిష్టంలేక "నువ్వుపో" అన్నాడు ధరణీపతి.

"రేపు క్యాంపు. యిక కులుకు......నీ ప్రేమలేఖ లన్నీ పాడకో......వదే చదువుకో ఎవడిక్కావాలి..."

నీరజ మాటాడనేలేదు.

"సరే! రేపటిదాకా ఎందుకు యిప్పుడేపోతా నా క్యాంపుకి......మళ్ళీ వస్తే వొట్టు......వుహూ..... వుహూ......" తలుపు బార్లా దభాలున తెరచు కొని, గభాలున: నీరజ అట్నుంచి యిటు తిరిగి వారిం చేలోపునే రోడ్డుమీద పడిపోయాడు. ధరణీపతి.

ఏమీ వినిపించలే దతగాడికి. ఎదురుగా రోడ్డు తప్ప ఏమీ అగుపించలేదతగాడికి......ఉరుకులుతీస్తూ అగుర్లు కక్కుతూ వెళ్ళిపోయాడు.


"ఏమండీ......ఏమండీ!......" అన్న నీరజ కేకలు గాలిలో కలిసిపోయాయి.

## 3


"ఇది లేపోతే నాకు గతి లేదన్నమాట......ఎంత దగా.......ఎంత ఘోరం......ఎంత కలికాలం...."

ఒకకారుఆగి తప్పుకుని వెళ్ళిపోయింది. ఒక సైకిలువాలా గంట కొట్టి కొట్టి ప్రాణం విసిగి...... "ఏవండో? "మజ్నూ" గారు! యిదిదారి. ఎడారికాదు" అనిగట్టిగా కసిదీరా అనేసి తప్పించుకుని వెళిపోయాడు.





దక్షిణ ఇండియా ఆఫీసు
8/149 బ్రాడ్వే, మద్రాసు-1.




# గాలివాన

"కాను. "మజ్నా"? "లైలా"? వీడికేం తెల్సు. లైలా సంగతి?........ప్రేమలేఖ యివ్వదూ? కావలంటే చంపండికాని ఉత్తరం యివ్వదేం!? అది రహస్యంఐవుండాలి.......లాపోతే అంత భయం ఎందుకూ అంట......

"అసలూ, దీనికి యిదికాదు మందు...... రైలెక్కి ఆ క్యాంపుకి యిప్పుడేపోయి.....మరి మరిలా కూడదు.. మరి రాకూడదు......"

తిన్నగా రైలుస్టేషనుకేసి దారి తీశాడు. "ఎంత మంచి దనుకున్నాను......అసలు ఎంత నిర్మలమైన మనస్సు అనుకున్నాను. తనకీ నాకుమధ్య రహస్యాలు లేవనుకున్నాను, వెర్రాణ్ని. దాని పెట్టెకే తాళం వుంది. యిక మనసులో ఎన్ని రహస్యాలున్నాయో.... " ఛి ఛీ! ఈ వూర్లోనే వుండకూడదూ...... అప్పుడుకాని దానికి బుద్ధిరాదు.......

తిన్నగా బుకింగ్ ఆఫీసు దగ్గరికే వెళ్లేడు. తన చెయ్యి వెంటనే బుకింగ్‌కిటికీలోకూడా దూర్చేశాడు.

"ఏమిటి కావాలి?" బుకింగ్ క్లార్కు కునుకు తున్నవాడు వులిక్కి పడ్డాడు.

"ఉత్తరం......కాదు. కాదు టిక్కెట్టు"

"ఏ ఊరికి ? అసలు డబ్బేది? యిదేం ధర్మ సత్రమా?"

"ప్లాట్‌ఫారమ్ టిక్కెట్టు......" వెంటనే పావలా యిచ్చాడు ధరణీపతి. కోపంతో కందగడ్డలాంటి మొహం మరింత జేవురించింది.

"చిల్లరలేదు" బుకింగ్‌క్లార్క్‌కి నిద్ర మత్తు వదిలిపోయింది. టికెట్ యిస్తూనే కొంచెం బెదురుగా అన్నాడు. పావలా అలాగే వదిలేసి.....టిక్కెట్టు తీసుకుని రైలు తప్పిపోతుందేమోనన్నట్టు గబగబా వెళిపోయాడు ధరణీపతి ప్లాట్‌ఫారం మీదికి.

రైలులేదు. ప్రయాణీకులు పల్చగానే వున్నారు. అది చిన్న సబ్ స్టేషను.

అసలింతకీ అది ప్రేమ లేఖేనా?

ఐనాగాపోయినా తనకి ఎందుకు చూపించిందికాదు. మూర్ఖత్వం కాదది—అహంకారం.......బేఖాతరీ—నిర్లక్ష్యం! వుహ్! తప్పకుండా అది శేఖరం రాసి వుంటాడు. అందులో " నీ గుమాస్తా మొగు డేమంటాడు? పాపం......రోజుకి పది గంటలు......పది మైళ్ల దూరాన ఆఫీసులోనే గడుపుతూ వుంటాడు కదూ?" అని రాసుకుంటాడు.

నిజంగా నల్లని అక్షరాలు అలాంటి వాక్యాలుగా వరుసగా క్రిందగా మీదుగా, ప్రక్కగా, ధరణీపతి చుట్టూ తిరిగినట్లనిపించింది.

బెంచీమీద చతికిలబడ్డాడు.

బి. ఏ. చదివేనని గర్వం......వాళ్ల శేఖరం బావ టెన్నిస్ ఆడతాడని. దీనికి పొగరు......అసలు అసలు" మళ్లీ కోపం ముంచుకొచ్చింది అతగాడికి.

ఒక గూడ్సురైలు దడదడ వెళిపోయింది. "ఛీ! పెళ్లాం తన మాట వినదంటే ఎంత సిగ్గు..... యిదే చలపతిఐతే ఈపాటికి పెళ్లాన్ని జుట్టు పట్టుకుని నాలుగు కొట్టి.....................

ధరణీపతి కళ్ళ ముందు. చలపతి; గొరపళ్ళతో జీరకళ్లతో అతని పెళ్లాన్ని కొట్టడం......వెంటనే ఆమె పెట్టెతీసి ఉత్తరంతీసి, భయంతో అతగాడి కందించడం......కాళ్ళు పట్టుకోడం యిత్యాది కళ్లముందు మసకగా లీలగా అగుపించాయి. గూడ్సు రైలు ఆగింది. కూసింది. కదిలింది.

ఇదే చంద్రంఐతే పెళ్లాన్ని మెడపట్టి గెంటేసి వుంటాడు. "ఝుక్......ఝుక్ ...... ఝుజ్ ...... గుడ్సు రైలు వెళ్ళిపోయింది.

ధరణీపతికి అలసట వచ్చింది.

"నన్ను చంపండి నే నివ్వను......నేను......నేను వురిపోసుకుని చస్తానుకాని"—నీరజ మాటలే చెవుల్లో గింగుర్లు పెడుతున్నాయి.

అందంగావున్న ఆడవాళ్లకి అహంకారం జాస్తి అనితనికితెలిసినట్లు ఎవరోచెప్పినట్లు జ్ఞాపకంవచ్చింది. నీరజ అందం వర్ణనాతీతం అని ధరణీపతి ఎన్నిసార్లో గర్వపడ్డాడు. కాని అంత అందం......కూడా గోధుమ వన్నె నాగుబాములాంటిదే ననుకున్నాడు ఇప్పుడు.

ఇంతలో సిగ్నలు కవతల రైలు ఆగిపోయింది. పరిగెడుతున్నారు.

జనం ధరణీపతికి ఆశ్చర్యం వేసింది.

ఏమిటా అని మెడ రిక్కించి......ఇంకా ఆశ్చర్యాని కెక్కువై కుతూహలంగా నిలబడి దృష్టి సారించాడు.

జనం గుమిగూడడం తెలుస్తుందేగాని, రైలు కట్టమీది దీపపు కాంతులలో ఏం తెలుస్తుంది?...... తనూ అనాలోచితంగా నాలుగడుగులు వేసేడు ...... అట్నుంచి ఓ నల్ల గుడ్డలవాడు పరిగెత్తుకొస్తున్నాడు.

"ఏమిటది?"

"ఆడకూతురు......బండికింద తలకాయ పెట్టేసింది......"తుక్కే" తుక్కై పోనాది" హడావుడిగా వెళిపోయాడు వాడు.

ధరణీపతి గుండెలాగిపోయి......తక్షణం రెండింతల వేగంతో కొట్టుకున్నాయి. ముచ్చెమటలు పోసేశాయి. నాలిక ఎండిపోయింది.

పరిగెడదామనుకున్నాడు. కాళ్ళు చచ్చుబడిపోయాయి......"ఆడ కూతురు?......నీ...ర...జ?"

"నూతిలోబడి చస్తానంది" నీరజ.

ఉహ!"...ఏమో......మైలుదూరం లేదీ స్టేషను ఒకవేళ పుట్టింటికి అని రైలుకువచ్చి నన్ను చూసి కోపం వచ్చి?? అలాంటిదే మూర్ఖురాలు !!"

గుంపులో జొరబడ్డాడు.

"పాపం......అలా రాసిపెట్టినాడు 'దేముడు' ఎవరో ఏంటో?......ముప్పయి సంవత్సరాల ఆడకూతురు.....చూస్తావుండగానే వచ్చి తలకాయ పెట్టేసినాదట" చెప్పుకుంటున్నారు.

"ఎవరు? ఎవరో? తెలుసా?" రొప్పుతూ అడిగేడు ధరణీపతి.

"భగవంతుడికే తెలియాల ...... ఓ అమ్మ కూతురు ఎవళుఅంటే ఎవళని చెపుతాం...... అబ్బే! తలకాయ అల్లదుగో డొంకలో పడింది......" అన్నాడు చుట్ట పేల్చి వుమిసి ఓ రైసంసు కూలీ.

"యిక్కడి మడిసేలే......మొగుడు ఒగ్గేసినాడని వచ్చేసిందట......అప్పులస్వామి పెళ్లామటలే..... అదుగో ...... ఆ "సింహాద్రి" అంటున్నాడు"—మరొకడు చెప్పేడు.

ధరణీపతి యింటికేసి పరుగుతీశాడు......

తింటున్నావు?.....ఏమో......అ(ప్రతిష్ఠ అంటని దేవు తిరుగు! తన గతేంగాను......

తన నీరజ! తన భార్య! తన......తన.....ఆర్నెళ్ల క్రితం తన జీవితంలో వెలుగై అడుగు పెట్టిన దీపం......

"నీరజా! నీరజా!!" అతని గుండె లవిసి లోపల లోపల కేకలు గగ్గోలు పెడుతున్నాయి.

"అబ్బా! ఎంత పని చేసేను! ...... (పేమలేక కాగాక......!"

ధరణీపతి నడుస్తున్నాడు. పరిగెడుతున్నాడో ఆలోచిస్తున్నాడో......దుఃఖిస్తున్నాడో తనకే తెలియుడు. రాయి తగిలింది. చెప్పువున్నా, కాలిగోరు చుట్టు చూడిపోయింది. నెత్తురు చిమ్మింది.

"పుట్టింటికి వెళ్లిపోయుంటుంది ...... అంత పని చెయ్యదు ...... ఉహూ, చెయ్యదు" పదేపదే గట్టిగా గొణుకున్నాడు.

తనేం కావాలి?.....తనూ ఆ రైలు క్రింద...... అదుగో కారు....దాని క్రింద....కాని అంతలో మళ్లీ ఆ నీరజ ఉండకపోతే......అప్పుడే చేద్దాం ఈపని అనిపించింది ఆఖరి అర క్షణంలో......కారు ప్రాచికవాసిలో తప్పుకుపోయింది.

గుమ్మం అగుపించగానే చీకట్లో ఆత్రుతగా, గొళ్లెం, తడిమి చూశాడు. లోపల వెలుతురు కిటికీలో నించి పడుతూంది రోడ్డు మీద. ధైర్యంగా తలుపు తోశాడు. లోపల గడియలేదు.

రెండు తలుపులూ బార్లా తెరుచుకున్నాయి.

నీరజ ఉలిక్కిపడ్డది.

"వచ్చారా?" అన్నది. ఆమె కంఠంలో యింకా దుఃఖం జీరాడుతోంది. లేద్దామనుకుంది లేవలేదు.

శోకం మూర్తీభవించినట్లు కూచునుంది నీరజ. ఉత్తరాలను ఎంతసేపయిందో చిన్న చిన్న దమ్మిడీ అంతేసి ముక్కలు చేస్తే వాటిని కన్నీళ్లల్లో తడుపుతూ కూచుంది. ఆ పెళ్లి పెట్టె తెరచి, చిందర వందరగా వుంది. పెట్టె ముందు దీపం దగ్గరగా... ఓ ఫోటో పడేసివుంది.

అంతవరకూ ఎంతో ఆదుర్దాతో తనలోని చివరి నెత్తురు చుక్కను కూడా కూడగట్టుకుని వచ్చిన ధరణీపతికి ఈ దృశ్యం తొలిక్షణంలో ఊపిరి పోసిందికాని మరుక్షణంలోనే అతనిలో దాగివున్న అహం, ఈర్ష్య, కోపం అన్నీ విజృంభించి ఉగ్రమూర్తి అయిపోయాడు.

తన కివ్వకుండా చింపేస్తుంది ఉత్తరాలు! అందుకుకాదు కోపం......తను అనుకున్నట్లు నూతిలో పడలేదు. అందుకా? కోపం......అందుకూకాదు..... ఎందుకో తెలియదు! కోపం! కోపం!! మండిపోయాడు! ధరణీపతి. కోపం అణుచుకున్నకొద్దీ కోపమే ఎక్కువయింది.

"వచ్చానా? ...... ఔను......వచ్చాను కావనేగా నీ బాధ? పోతా" నంటూ విరిగిన కెరటంలా అటు తిరిగాడు.

"వెళ్లేదు" అరిచింది నీరజ.

లేచి, శక్తిలా వచ్చి ముందు నించుంది. అడ్డంగా "ఇదుగో మా బావ......యితనే మా బావ....." ఫోటోను అతని కళ్లముందు పెట్టింది.

చూసేడు ధరణీపతి. దీపం వెలుతురు దాని మీద పడుతోంది. అందులో ఒక చిరునవ్వు మొహంతో యిద్దరు పాపలను ఎత్తుకుని ఒక వ్యక్తి నించున్నాడు. నిర్మలంగా నిశ్చలంగావుందా బొమ్మ!

"దాచుకో ...... అద్దంలో ...... "

విదిలించబోయాడు. తప్పించుకుని అవతలకి పోదామనుకున్నాడు.

"ఊహూఁ! అదుగో ...... అందులో కుడిచేతిలో వున్నదే మా కమల......ఎడంచేతిలోనే అదుగో ఆ బొమ్మనాదే.....నేనే .... మా బావ నన్ను మా కమను అని ఎత్తుకుని తీయించుకున్న ఫోటో" ఆ ఫోటో అతని మొహానకొట్టి తలుపుకి చేరబడి మొహం అటు తిప్పుకుంది. నీరజ.

నీరైపోయాడు ధరణీపతి.

నిర్విణ్ణుడైపోయాడు ధరణీపతి.అర్థం అవలేదతనికి!

ఫోటో......లో పాపలకు ఐదారు సంవత్సరాలుంటాయి ...... ఎత్తుకుని చిరునవ్వుతోన్న వ్యక్తికి పాతిక......అంటే తన వయస్సు ...... అంతే అంత కంటే వుండదు. ఇంకా తక్కువేనేమో.

నీరజను దగ్గరగా తీసుకుందామనుకున్నాడు. ధైర్యం చాల్లేదు......వెనుదిరిగి గాలికి రపరపలేచి అటుయిటూ తనను వెక్కిరిస్తున్నట్లు తిరుగుతున్న ఉత్తరం ముక్కలను ఏరి కలిపి చదివి...... అసలు కారణం ...... తెలుసుకుంటే పోతోందను కున్నాడు.

జుట్టు పీక్కుని "నిజం చెప్పు......నన్ను చంపకు అని అరిచాడు ఒక్కసారి.

కుర్చీలో కూలబడ్డాడు.

నీరజ, యింకా ఏడుస్తూనే వుంది కాబోలు. జవాబు చెప్పలేదు.

పెద్దగాలి వేసింది. ఉత్తరం ముక్కలు చిందులు తొక్కేయి. నృత్యం చేసేయి. వెకిలిగా నవ్వినట్లు! మరింత పెద్ద గాలి వేసింది.

ఫోటో రెండుసార్లు అగి ఎగరబోయి మూడోసారి రివ్వున గాలితో వీధిలోకి ఎగిరిపోయింది.

మెరిసింది! ఉరిమింది!......పెద్దగాలి!...... దాంతోనే వాన......

ధరణీపతికి భయంవేసింది. లేచి భార్యను ఒక చేత్తో లోపలికి లాక్కుని తలుపు వేసేశాడు.

నీరజ అతని గుండెలమీద వెక్కి వెక్కి ఏడ్చింది.

అవతల ఉరుములు. మెరుపులు. ఘోరున వాన కురుస్తూనేవుంది.

"నీరూ......నీరూ......" అని ఎన్నోకేలకు ఏడుస్తున్న భార్యను ఓదార్చడానికి ప్రయత్నం చేశాడు ధరణీపతి. "నువ్వులేందే నేను బ్రతకలేను" నీరూ" అన్నాడు........

# 4

మర్నాడు నీరజని ఒక్క ప్రశ్న వేయలేదు ధరణీపతి. లేచి స్నానం చేసివచ్చి బుద్ధిగా కూచున్నాడు. నీరజ అప్పటికే సగం వంట ముగించింది. కాఫీ తీసుకునివచ్చి అక్కడ పెట్టింది. మాటాడకండా. ఆ పిల్లవంక చూడడానికి ధైర్యం లేక గాలివాన వెలిసిపోయి నిర్మలంగావున్న ఆకాశంకేసి కిటికీలోనుంచి చూస్తూ కాఫీ తీసుకున్నాడు ధరణీపతి.

"మా అక్క,కమలను భూమిమీద పడేసినవెంటనే కన్నుమూసింది. కమల నేనూ ఒకేయీడువాళ్ళం...మా


పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



**Statement about ownership and other particulars about newspaper**

**ANDHRA SACHITRA VARA PATRIKA**


1. Place of Publication: 6&7, Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication: Every Friday
3. Printer's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1
4. Publisher's Name: Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: (As above)
5. Chief Editor's Name: Sri S. Sambhu Prasad
   Nationality: Indian
   Address: 29, Chamier's Road, Adyar, Madras-28.
   Editor's Name: Sri S. Radhakrishna, 6 & 7, Thambu Chetty Street, Madras-1.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital.

| NAMES | ADDRESSES |
|---|---|
| 1. Mr. S. Sambhu Prasad | 29, Chamier's Road, Adyar, Madras-28. |
| 2. Mrs. S. Kamakshamma | Do |
| 3. Mr. S. Nageswara Rao | Do |
| 4. Mr. S. Radhakrishna | 6 & 7, Thambu Chetty Street, Madras-1. |

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. RADHAKRISHNA,
1-3-1962 Signature of Publisher

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.



# కలిసి చేస్తేనే సాధ్యం

ఈ కాని అగ్ఫా బాక్స కెమేరాతో మీరు ఒక్కరే చేసే పనికి మీరే గర్వపడ గలరు అందరికి అందుబాటులో వుండే ధర దీనితో ఫొటోలు తీయడం అతి తేలిక కాబట్టి మీకు నచ్చిన దృశ్యాలను మీ వీలు వెంబ ఫొటో తీసికొని శాశ్వతంగా భద్రపరుచుకొని వుంచుకొనడానికి దీనికి మించినది లేదు.




ధర రు 29 50
స్థానిక పన్నులు అదనం
అగ్ఫా సింక్రో బాక్స్ కెమేరా

ఇండియాలో మొటమొదటి తరగతికి చెందిన ఫొటో, గ్రాఫిక్ పరిశ్రమకు ఉత్పత్తి చేస్తున్నది

సోల్ డిస్ట్రిబ్యూటర్లు ఆగ్ఫా ఇండియా లిమిటెడ్
బొంబాయి • న్యూ ఢిల్లీ • కలకత్తా • మద్రాసు
CBAI-21 TB

# గాలివాన

యిద్దర్నీ ఒక్కలాగ చూసుకొనేవాడు మా బావ...."
చెప్పింది నీరజ...

ధరణీపతి ఏమీ అనలేదు. కమల అంటే నిన్నరాత్రి తను ఫోటోలో చూసిన పాపాయి లలో ఒక్కర్తి అన్నమాట అనుకున్నాడు.

"ఏంచేసినా యిద్దరికీ సమంగా చేసేవాడు. కాని మేం స్కూలు ఫైనలు చదువుకునే రోజుల్లో కమల దాని క్లాసుమేటుని ప్రేమించి లేచిపోయింది"

నీరజ కళ్ళు నిండు మేఘాల్లాగున్నాయి.

"బావకి కోపం దుఃఖం ఆవేశం అన్నీ వచ్చాయి. చచ్చిపోదామనుకుని ఒకటి రెండు ప్రయత్నాలు చేశాడు. కాని నేను "ఒక కూతురు వెళ్ళి పోయిం దనీ, రెండో కూతుర్ని కూడా అన్యాయం చేయకు మనీ, నన్ను చంపుకు తిన్నంతపొట్ను అని ఏడ్చి చదువు మానేస్తానన్నాను. బావ మా అమ్మతో మాత్రం తను మిలటరీలో చేరుతున్నానని చెప్పి వెళ్ళిపోయాడు. తను డాక్టరు గనక డాక్టరుగానే మిలటరీలో చేరాడను కున్నారంతా.....నేను ఏడ్చాను....అనక విచారించాను. "కన్న తమకంటే బావ ఎక్కువా ?—దీనికి?" అని అమ్మా నాన్నా బాధపడడంతో అదీ పోయింది. మాకు బావ......కమల యిద్దరూ కేవలం "కథ"లు గానూ, "కబుర్లు" క్రిందా జమబపోయారు.

ధరణీపతి ఆ పిల్లను వారించి కన్నీళ్ళు తుడుద్దా మనుకున్నాడు. తనను తాను పీక పిసుక్కుందామను కున్నాడు. కాని రెండూ చేయలేదు. ఆమెను వినసాగాడు.

".....మన పెళ్ళైంది.....బావ జాడ మాత్రం తెలియలేదు....కాని కమలమాత్రం దేశాలపాళ్ళై అన్ని విధాలచెడి బావను చూద్దామని వచ్చిందిట. తన నెవరూ పోల్చలేకపోయారు ఆ ఊళ్ళో బావనే సగం మంది మర్చిపోయారు......అది.....అది...." ఊరు కుంది.

"అదీ అదీ! ఏమైందీ?" ఆదుర్దాగా అడిగాడు ధరణీపతి.

"ఎవరికీ చూపించవనే వాగ్దానంచేస్తే దాని కథ అంతా నాతోచెప్పుకుంటాననీ, నా ఉత్తరానికు ఉత్తరం రాసింది సాటి స్త్రీ తప్ప పురుషుడి హృదయంలో జాలి కలిగించని ఆ విషాదగాథను వింటానని ఒట్టు పెట్టుకుని, నా ఎడ్రసు యిచ్చాను నేను దానిని చూడడానికి వెళ్లడంకాని దాని ఉనికి ఎవరికేనా చెప్పడంకాని చేయవద్దనీ, కథంతా తెలుసుకుని క్షమించానని రాస్తే ఆ మాటలు 'బావ" దగ్గర్నించే వచ్చాయని అనుకుంటానని అది రాసింది బావ ఎక్కడవున్నా అది లేనిలోటు నేనే తీరుస్తానని రాసింది '

ధరణీపతికి ఏం చేయాలో తెలిసిందికాదు. తనమీద తనకు కోపం వచ్చేసింది

నేను వెర్రి వెధవని నేను వెర్రి వెధవని" అంటూ లేచి 'ఉండు! ఆ ఫోటో తెస్తా" నంటూ గుమ్మంలోకి పరిగెత్తాడు

నీరజ కూడా ఆ వెనకాతలే వెళ్ళింది

ఫోటో గాలివాన రాకముందువచ్చింది గాలివానన కూడా తీసుకుని ఎగిరిపోయింది ఇంకెక్కడ ?

**పొద్దు పొడిచి, మబ్బులమీద ఎండ కత్తుల మెరుస్తున్నది.** ★